
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


**18 వ వసంతంలోకి**

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

సోమవారం 13 జనవరి 2025

## భోగి, సంక్రాంతి, కనుమ



మిగతా 8లో

## ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదు

- మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది.
- చరవాణిలో మంత్రి ఉత్తమ్ కుమార్ తో మాట్లాడిన విహెచ్ హనుమంతరావు



మర్కుక మేజర్ న్యూస్: మర్కుక్ మండలంలోని కొండ పోచమ్మ సాగర్ లో శనివారం ముషీరాబాద్ కు చెందిన ఐదుగురు యువకులు జల సమాధి అయినా సంఘటన విధితమే. ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ హనుమంతరావు పోచమ్మ సాగర్ చేరుకొని యువకులు మృతి చెందిన సంఘటన స్థలాన్ని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తొ కలిసి పరిశీలించారు. వెంటనే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో చరవాణిలో మాట్లాడారు. కొండపోచమ్మ సాగర్ పై గజ ఈతగాలను, పోలీస్ సిబ్బందిని పర్మినెంట్గా నియమించాలని కోరారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మృతుల కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు. శనివారం జరిగిన సంఘటన పేపర్లో చూడటం వల్ల చాలా మనసుకు బాధ వేసిందని వెంటనే ప్రాజెక్టులో పడ్డ స్థలానికి రావడం జరిగిందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసు సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాన్ని కలసి ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు యాదగిరి, పత్తి నర్సింలు, ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, అంజి, తదితరులు వెంట ఉన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### సావుల ఆదిత్య.ఏబీవీపీ జిల్లా కన్వీనర్




సిద్ధిపేట:మేజర్ న్యూస్:స్వామి వివేకానందుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ నేటి ఆధునిక యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య అన్నారు.స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి స్వామి వివేకానంద చౌరస్తా వరకు దేశం కోసం యువత,రన్ ఫర్ నేషన్ నినాదంతో అవగాహన కల్పిస్తూ పరుగును చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల మొదలుకొని యూనివర్సిటీల వరకు డ్రగ్స్,మత్తు పదార్థాలు విస్తరించడం ఆందోళన కలిగిస్తోందన్నారు.డ్రగ్స్ ఫ్రీ క్యాంపస్ ఏర్పాటే లక్ష్యంగా ఏబీవీపీ పనిచేస్తుందన్నారు.దేశం కోసం పనిచేయడం అంటే మరేదో కాదని మన చుట్టూ ఉన్న సమాజం గురించి ఆలోచించడమే అంటూ ప్రతి ఒక్క విద్యార్థి సమాజ హితం కోసం పనిచేస్తూ దేశ సేవలో భాగస్వామ్యమై వివేకానందుని అడుగుజాడల్లో నడవాలని అదే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నినాదమని వివేకానందుని మాట ఏబీవీపీ బాట అని అన్నారు.అనంతరం వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘటన మంత్రి లక్ష్మీపతి,నగర కార్యదర్శి పరుశురాం,నగర ఉపాధ్యక్షుడు లోకేష్,జోనల్ ఇంచార్జి అనీష్, సంజయ్,పవన్,ధనుష్,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు వెల్మకన్నా గ్రామంలో ' 'శ్రీ గోధా రంగనాయక స్వామి కళ్యాణ మహొూత్సవం"

కొడిపల్లి మేజర్ న్యూస్: మండలం పరిధిలోని వెల్మకన్నా గ్రామంలో నేడు సోమవారం మధ్యాహ్నం 12:15 గంటలకు జరగబోయే శ్రీ రాయగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయ సన్నిధిలో "శ్రీ గోధా రంగనాయక స్వామి కళ్యాణ మహొూత్సవం" పుణ్య కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాలయ అర్చక బృందం తెలిపారు. కావున గ్రామ, మరియు పరిసర గ్రామాల భక్త జనులు వీక్షించి విజయవంతం చెయ్యగలరని సందర్భంగా వారు కోరారు.







## సిద్దిపేటలో ప్రియాంకా గాంధీ పుట్టినరోజు సంబరాలు

### పాల్గొన్న టీపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం



సిద్ది పేట:మేజర్ న్యూస్: వయనాడ్ ఎన్నికల్లో ప్రియాంక గాంధీ విజయం కాంగ్రెస్ పార్టీకి నూతనోత్సాహాన్ని తీసుకొచ్చిందన్నారు గాడిపల్లి రఘువర్దన్ రెడ్డి,దరిపల్లి చంద్రంలు. కాంగ్రెస్ యువ నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఆదివారం సిద్దిపేటలో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి,టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం విచ్చేశారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేకున్నారు.అనంతరం గాడిపల్లి రఘువర్దన్ రెడ్డి,దరిపల్లి చంద్రంలు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ ఎంపీగా గెలుపొందిన వయనాడ్ లో అత్యదిక మెజార్టీతో గెలవడంతో దేశంలో కాంగ్రెస్ పార్టీకి నూతనోత్సాహాన్ని తీసుకొచ్చిందన్నారు.ప్రియాంక గాంధీ అచ్చు తన నానమ్మ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పోలికలతో ఉండడమే కాక తన తల్లి సోనియా గాంధీ ఆశయ సాధనలో ప్రజలతో మమేకమై భారతదేశ ప్రజల అభిమానాన్ని చురగొని అత్యంత ప్రభావవంతమైన యువ నాయకురాలిగా గుర్తింపు తెచ్చుకున్నారని అభినందించారు. పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై వారు మాట్లాడిన తీరుతో అధికార బిజెపి ఎంపీలకు కనువిప్పు కలిగేలా మాట్లాడారని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ దశ,దిశ నిర్వహించే విధంగా మాట్లాడారని వచ్చే పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలను నరేష్,ఎన్ ఐఎస్ యూ నాయకులు సందీప్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ సత్యనారాయణ,రాజీ రెడ్డి,ఎద్దు రాజు,ప్రదీప్,అజయ్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం
13 జనవరి 2025

## నేటి తరానికి, భవిష్యత్తు తరాలకు స్వామి వివేకానందుడు ఆదర్శనీయము - సి. అంజి రెడ్డి

సంగారెడ్డి మేజర్ న్యూస్ : నేటి తరానికి, భవిష్యత్తు తరాలకు స్వామి వివేకానందుడు ఆదర్శనీయము అని బీజేపీ మెదక్, నిజాంబాద్, కరీంనగర్, అదిలాబాద్ గ్రాడ్యుయేషన్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ సి. అంజి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబి వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ సి. అంజి రెడ్డి, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద నేటి తరానికి భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయమని, య-ువత ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. వివేకానందుడు చిన్నతనం నుంచే ఆధ్యాత్మికత వైపు నడిచి యువతను సన్మార్గం వైపు నడవాలని సూచించారని తెలిపారు. భారతదేశం ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. యువతలో ఆధ్యాత్మిక, జాతీయ వాదానికి మేల్కొల్పిన వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. అనంతరం సంగారెడ్డి జిల్లాలో నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, రాజశేఖర్ రెడ్డి, వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు, డాక్టర్ రాజు గౌడ్, సంగారెడ్డి



పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, ఎల్లన్న, మీనా గౌడ్, పుల్లంగారి సురేందర్, అశ్వంత్, శ్రీకాంత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, అజయ్, తులసి, ప్రకాష్ రెడ్డి, సాయి రెడ్డి, అభినవ్, ఆనంద్, చంద్రశేఖర్, ఆదిత్య, సతీష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హైనా దాడిలో గొర్రెల మృత్యువాత



మద్దూర్/మేజర్ న్యూస్: హైనా దాడిలో గొర్రెలు మృత్యువాత పడిన సంఘటన మద్దూరు మండలంలోని ధర్మారం,మర్మాముల గ్రామాలలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మారం గ్రామానికి చెందిన గుడిసె కొమరయ్య, మర్మాముల గ్రామానికి చెందిన చెట్కూరి ఇస్తారి లు రోజు మాదిరిగా గొర్రెలను మేపుకొని వచ్చి గొర్రెల పాకలో శనివారం సాయంత్రం తొలి ఇంటికి వెళ్లి ఆదివారం ఉదయం వెళ్లి చూసేసరికి గొర్రెలు మృతి చెంది కనిపించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై మండల పశు వైద్యాధికారి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లకు సమాచారం ఇవ్వడంతో పశు వైద్యులు ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి గొర్రెల మందపై హై నా దాడి చేసినట్లు గుర్తించారు. ఈ దాడిలో ధర్మారం లో 11 మార్మాముల లో 14 గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటనలో ఒక్కొక్క బాధితునికి సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందజేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అధికారుల వెంట మర్మాముల గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరశురాములు, గ్రామస్తులు మంద సుమన్, కిష్టయ్య, ధర్మారం గ్రామస్తులు తదితరులు ఉన్నారు.ద

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### - భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన స్వామి వివేకానంద

కొల్చారం మేజర్ న్యూస్:మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో సంఘమిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకలు జనవరి 12న జన్మించారు. ఈ పర్వదినాన్ని భారతీయులు ప్రతి సంవత్సరం జాతీయ యువజన దినోత్సవం గా జరుపుకుంటారు. స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రాలకు సంబంధించి సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడు. ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలు. ఇప్పటికీ యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయి. 19వ శతాబ్దపు చివర్లో హిందూ మతాన్ని ప్రపంచంలోని ప్రధాన మతాలలో ఒకటిగా నిలిపిన ఘనత ఆయనది. ఆయన తన గురువు జ్ఞాపకార్థం రామకృష్ణ మఠం .. రామకృష్ణ మిషన్ స్థాపించారు.హిందూ తత్వచరిత్ర, భారతదేశ చరిత్రలతోనే భారతదేశాన్ని జాగృతి చేయడమే కాకుండా.. అమెరికా, ఇంగ్లాండ్ వంటి విదేశాలలో కూడా ఆయన ప్రసంగించారు. ఉపన్యాసాలు ఇచ్చి వాదనలు ద్వారా పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి వివేకానందుడు. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. స్వామి వివేకానంద 125 ఏళ్ళ క్రితం చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళన సభలో ఆయన చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం గుర్తుకు తెచ్చుకుంటే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తాయి. అమెరికా దేశపు ప్రియమైన సహోదరులారా" అంటూ స్వామి ప్రసంగం మొదలు పెట్టినపుడు మూడు నిమిషాల పాటు ఆగకుండా చప్పట్లతో మహాసభ మారుమ్రోగిపోయింది. ఆంగ్లభాషలో స్వామి వివేకానందుని ప్రసంగానికి అమెరికా ప్రజానికం నీరాజనాలు పట్టింది. అంత గొప్ప ఉపన్యాసకుడైన స్వామి వివేకానందుడు ఎన్నోవ్యయప్రయాసలకు ఓర్చి అమెరికా చేరుకున్నారు.చికాగోలో ఆయన తొలి ప్రసంగం కూడా నేటికీ ప్రపంచం అంతా గుర్తుచేసుకునేదిగానే నిలిచి ఉంది. అదో అద్భుత సంఘటన. చికాగోలో సర్వమత సమ్మేళనానికి వేలాది మంది ప్రతినిధులు తరలివచ్చారు.



అక్కడ భారతదేశం తరపున హాజరైన వారిలో స్వామి వివేకానంద ఒక్కరే పిన్న వయస్కుడు కావడం మరో విశేషం. రామకృష్ణ పరమహంస ఎక్కడా సొంత మతాన్ని ప్రకటించలేదు. అదే సిద్ధాంతాన్ని వివేకానందుడు అనుసరించాడు. తన బోధలతోనే యువతలో చైతన్యాన్ని నింపాడు. ఇనుప నరాలు, ఉక్కు కండరాలున్న వందమంది యువకులను ఇస్తే ఈ దేశాన్ని మార్చి చూపిస్తాను అన్న మహా ద్రష్ట. ఈ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతరం చేతుల్లోనే ఉన్నదని 100 ఏళ్లకు పూర్వమే చాటిన దార్శనికత స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని యువకులు అతని బాటలో నడవాలని కొల్చారం సంఘమిత్ర యువజన సంఘాలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర యువజన సంఘ సభ్యులతోపాటు విశ్రాంతి ఉపాధ్యాయులు వీరయ్య జూలకంటి సంగమేశ్వర్ ఆర్టిసి. కుల్చారం తాజా మాజీ సర్పంచ్ కరెంట్ రాజా గౌడ్ . చెన్నయ్య. చిన్న రాములు. సంజీవరావు.సంఘమిత్ర యువజన సంఘ అధ్యక్షులు బిట్ల అశోక్. సారభూపాల్. ముత్యం రఘు. తమ్మలి సంతోష్ కుమార్. చౌరి గారి సాయి. కడీల భాస్కర్. బొజ్జ సంపత్. రాజేందర్ గౌడ్. వర్కల చంద్రశేఖర్ .తమ్మలి నవీన్ కుమార్. కావేశ్వర్ చారి. దొంకెన మల్లేష్ . చౌరి గారి సంతోష్ కుమార్. హరీష్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 162వ. జయంతి వేడుకలు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: స్వామి వివేకానంద 162వ.జన్మదినం సందర్భంగా,కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు ఘటించారు.ఈకార్యక్రమానికి హాజరైన,మండల బిజెపి అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత యువతలో అంతర్గతశక్తిని తన ప్రబోధాల ద్వారా మేల్కొలిపిన మహనీయుడు స్వామి వివేకానంద యొక్క ఆశయాలను,నిర్దేశించిన మార్గంలో నేటి తరం యువత నడవాలని సూచించారు.యువసేన యూత్ అధ్యక్షుడు సంతోష్ కుమార్,గోపాల్ రెడ్డి,సంజు గౌడ్,రమేష్,ఆనంద్, వెంకటేష్,నాగరాజు,కర్ణాకర్,రాజు యువసేన మరియు శివాజీ మహరాజ్ యువజన విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి

### -నేటి విద్యార్థులకు ఆయన ఎంతో ఆదర్శం - రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్



రామాయంపేట మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం రామాయంపేట వివేకానంద విద్యాలయం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆదివారం ఆ మహాత్ముని స్ఫూర్తిదాయకమైన సూక్తులతో పట్టణ పురవీధుల గుండా విద్యార్థుల చేత ర్యాలీ చేపట్టడం జరిగింది. వివేకానందుని ఘనకీర్తి ప్రతి ఒక్కరి మదిలో నిలిచేందుకు గానూ పాఠశాలలో 32 ఫీట్ల భారీ చిత్రపటాన్ని పట్టణ సీఐ మరియు ఎస్సై చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్ రాజా గౌడ్, ఎస్సై బాలరాజులు మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులు కనుక విద్యార్థి దశ నుంచే వివేకానందుని గొప్పతనాన్ని మార్గదర్శకంగా తీసుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి వెళ్లాలన్నారు. ప్రధానోపాధ్యాయులు రాంకుమార్ మాట్లాడుతూ వివేకానంద గారు స్వదేశంలోనే కాకుండా అమెరికా, ఫ్రాన్స్, ఇంగ్లాండ్ వంటి దేశాలలో పర్యటించి భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక సంపద, వేదాంత తత్వం అందించి జగమంతా






జాగృతం చేశారన్నారు. అరైస్, అవేక్ అండ్ స్టాప్ నాట్ టిల్ ద గోల్ ఈస్ రీచ్డ్ అన్నటువంటి వివేకానందుని వచనాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తమ అభ్యున్నతియే కాకుండా దేశాభ్యున్నతిలో ముందుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక సిద్దిపేట చౌరస్తాలోని వివేకానంద విగ్రహం వద్ద పూలమాలతో నివాళు లర్పించారు. వివేకానంద విద్యార్థులు ప్రదర్శించిన సూర్య నమస్కారాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామాయంపేట పట్టణ సీఐ వెంకటరాజ గౌడ్, మరియు ఎస్ఐ బాలరాజుతో పాటు పట్టణ ప్రముఖులకు పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.

## స్వామి వివేకానంద అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలి : మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద చూయించిన అడుగుజాడల్లో యువత ప్రతి ఒక్కరు పయనించాలని పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని వివేకానంద విగ్రహానికి ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ... ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూలమాలలు వేశారు.. భారతీయ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానందాన్ని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు.. పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ మాజీ ఎంపిటిసి సుభాష్ గౌడ్ . నారా గౌడ్. వేణుగోపాల్ గౌడ్. ఆర్ ఎన్ సంతోష్ కుమార్.. జనార్ధన్.. ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గంగారెడ్డి. రాజేష్ సంగమేశ్వర్. ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు.. వీరప్ప.. సర్వేశ్వర్ .. మధు.సంతోష్ కుమార్. శైలేష్.. రవి వర్మ అధిక సంఖ్యలో యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి నివాసంలో ఆదివారం ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా వేడుకలు ఘనంగా కార్యకర్త మధ్యలో నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు వారి సోదరులు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ కౌన్సిలర్ లు వివేకానంద రాజేష్, మాజిద్ రామకృష్ణ, నర్సింలు, మండల అధ్యక్షుడు తహేర్ మాజీ ఎంపిటిసి లు పండరి రెడ్డి ముంతాజ్ సెట్ మాణిక్యం పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ మాజీ సర్పంచ్ లు దిగంబర్ రెడ్డి గుండె రావు పాటిల్ మాజీ ఎంపీపీ జీవుల నాయక్ మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సిద్దా రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు బి.రాజు ఆకాశరావు పాటిల్ మనుర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,శంకర్ ముదిరాజ్ దిల్ ధర్ ఖాన్ కిషన్ నాయక్,శంకర్ నాయక్,శ్రీనివాస్ నాయక్,వగ్గు శంకర్, సంగ్రామ్ నాయక్,దుర్గయ్య, నెహ్రూ నాయక్ ,పెద్ద సాయిలు, చందర్ రావు, వీరన్న పండరి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్ నూతన సిఐ కి సన్మానం చేసిన మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి



అమీన్ పూర్ మేజర్ న్యూస్ :అమీన్పూర్ సీఐగా పి. నరేష్ బాధ్యతలు చేపట్టారు. ఆదివారం నాడు మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి సిఐ నరేష్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అమీన్పూర్ సిఐ గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు ఐజి కార్యాలయానికి బదిలీ కాగ, పి నరేష్ ఐజి కార్యాలయం నుంచి అమీన్పూర్ కు సిఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా అమీన్పూర్ పట్టణ వాసులు సిఐ కి కుశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ నరేష్ మాట్లాడుతూ.... అమీన్పూర్ మున్సిపాలిటీ ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలి- అని ఆయన కోరారు. నా విధి పూర్తిగా సమాజం సేవ కోసం ఉంటుంది ప్రతి ఒక్కరి సేఫ్టీ న్యాయం మరియు క్రమశిక్షణ పరిరక్షణ కోసం నా అత్యుత్తమ శక్తిని వినియోగిస్తాను అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు జితయ్య, మను కుమార్,దితరులు పాల్గొన్నారు.

## కనుమరుగు అవుతున్న శంభునికుంట

**- ఓ పక్క గుర్రపు డెక్క, మరో పక్క చెత్తాచెదారం తో నిండుకుండల దర్శనమిస్తున్న శంభునికుంట - నిత్యం అధికారులు శంభుని కుంట పక్కనుండి ఆఫీసులకు వెలుతుంటారు... - ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేరు**

**- మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నారు**



అమీన్ పూర్, మేజర్ న్యూస్ : అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని జయలక్ష్మి నగర్ కాలనీ కి ఆనుకొని ఉన్న శంభుని కుంట ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో కలకలలాడే ఆ చెంబుని-కుంట- చెరువు ఇప్పుడు చెత్తాచెదారంతో గుర్రపు-డెక్కతో నిండుకుండలా -దర్శనమిస్తుంది. రోజు అధికారులు శంభునికుంట పక్కనుండి ఆఫీసులకు వెళుతుంటారు, కానీ ఏ ఒక్క రోజైనా శంభుని కుంటను పట్టించుకున్న పాపాన పోలేదు, ఓ పక్క- శంభుని కుంట అక్రమనకు గురవుతున్న కానీ అధికారుల జాడ మాత్రం కనుమరుగైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు శంభుని కుంటనూ పట్టించుకోని కుంటలోని గుర్రపు డెక్క ను మరియు చెత్తాచెదారం తొలగించాలని వేడుకుంటున్నారు అమీన్పూర్ గ్రామస్తులు.

## బాధితునికి ఆర్థిక సహాయం అందజేత - ఫోన్లో పరామర్శించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ క్యాండిడేట్



గజ్వేల్ మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా ములుగు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన మన్నె శ్రీనివాస్ ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు గాయపడటం జరిగింది. సన్నిహితుల ద్వారా విషయం తెలుసుకున్న తెలుసుకున్న మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాండిడేట్ నీలం మధు ముదిరాజ్ రూ.50 వేల ఆర్థిక సహాయం ఎన్ఎంఆర్ యువసేన నాయకుడు శేఖర్ ముదిరాజ్ ద్వారా పంపించడం జరిగింది.

వారిని ఫోన్ కాల్ లో పరామర్శించి ఓదార్చారు. మాటల్లో కాదు చేతల్లో కూడా చేసి చూపినవారే నిజమైన నాయకుడు అని నిరూపించాడు. ఈ కార్యక్రమం లో గజ్వేల్ ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి





బెజ్జంకి,సూర్యన్యూస్: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత వివేకానందుడి ఆశయాలకు కొనసాగిస్తూ అయన చూపిన మార్గంలో పయనించాలని పేర్కొన్నారు. ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు..దమండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.రాష్ట్ర నాయకులు పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఏఎంసీ వైఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శానగొండ శరత్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్,యూత్ ఉపాధ్యక్షుడు శంకర్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,డైరెక్టర్ మచ్చ కుమార్,జెల్ల ప్రభాకర్,నాగ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య కసారం కాలనీలో పారబోత



అమీన్ పూర్, మేజర్ న్యూస్: ఐడియా బొల్లారం సుల్తాన్పూర్ పరిధిలోని పరిశ్రమల నుండి విచ్చలవిడిగా కాలుష్య జలాలు విడుదల చేస్తున్న గానీ-పీ సి బి- యంత్రాంగం మాత్రం- నిమ్మకు నీరెత్తినట్లు- వ్యవరిస్తుంది. సుల్తాన్పూర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలల్లో కాలుష్య జలాలు- ట్యాంకర్ల ద్వారా- తెచ్చి పారబోస్తున్న -గాని అధికారులు మాత్రం పట్టి-నట్టు వ్యవహరిస్తున్నారు. శుద్ధి కర్మాగార కేంద్రాలకు తరలించాల్సిన రసాయనాలను జనావాసాల మధ్య నా పారబోస్తున్నారు. ఇటు మూగ జీవాలు ఎన్నో మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయి,వ్యవసాయ పొలాలు ఎండిపోయి-బోర్ల నుండి పచ్చటి నీరు వస్తున్న గాని అధికారులు మాత్రం -కిమ్మనడం లేదు, మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నారు. పరిశ్రమల టార్గెట్ చెరువులు -కుంటలు -నాళాలు - కాలుష్య రసాయనాలను రాత్రి వేళలో చెరువుకుంటలలో పారబోయడంతో అన్ని రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు గ్రామాల ప్రజలు- తక్షణమే పరిశ్రమలపై కోరడ రులిపించాలని వేడుకుంటున్నారు గ్రామస్తులు

# పట్టభద్రుల సంక్షేమానికి కృషి...



బెజ్జంకి,సూర్యన్యూస్: పేద విద్యార్థులు విద్యనభ్యసించడానికి అల్ఫోర్స్ కళాశాలలో రాయితీ కల్పించి ఎందరో విద్యార్థుల అభ్యున్నతికి దోహదపడుతున్నానన్నారు. ఒక విద్యావేత్తగా పట్టభద్రుల సంక్షేమానికి కృషి చేస్తానని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం బెజ్జంకి,గన్నేరువరం మండల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవ్వగా పట్టభద్రులు ఘనస్వాగతం పలికారు.వివేకానందుడి జయంతి సందర్భంగా అయన విగ్రహానికి,జ్యోతిరావుపూలే దంపతులు,చాకలి ఐలమ్మ,అంబేద్కర్ విగ్రహాలకు నరేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం



### -పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపు
### -పట్టభద్రులు మొదటి ప్రాధాన్యతతో గెలిపించాలని అభ్యర్థన

మండల కేంద్రంలోని సత్యార్జునా గార్డెన్ యందు ఏర్పాటుచేసిన సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడారు.ప్రభుత్వాలు విద్యకు ప్రత్యేక నిధులు కేటాయిస్తే వృథావ్వదని భవిష్యత్తులో దేశాభివృద్ధికి దోహదపడుతుందన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సుమారు 5 వేల కుటుంబాలకు ఉపాధి కల్పించి జీవనానికి తన వంతు తోడ్పాటును అందిస్తున్నానని తెలిపారు.ప్రభుత్వం రుపోందించనున్న ఉద్యోగ క్యాలెండర్ అమలుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని భరోసానిచ్చారు.రానున్న రోజుల్లో



పట్టభద్రుల సమస్యల పరిష్కారించేల శాయశక్తుల కృషి చేస్తానని.పట్టభద్రులు మొదటి ప్రధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మండలాన్ని తిరిగి కలిపేలా కృషి చేయాలి..ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా మండలాన్ని గత ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలో కలిపారని.దీంతో విద్య,వైద్యం,ఉపాధి,రవాణ సౌకర్యాల్లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యావేత్త కొంపల్లి రవీందర్ నరేందర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.మండలంలో డిగ్రీ,పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు అవసరమని.రాజీవ్ యువ కేంద్ర భవనం వినియోగంలోకి తీసుకువచ్చేలా కృషి చేయాలని పలువురు కోరారు.మండలాన్ని తిరిగి కలిపే అంశం ప్రభుత్వ దృష్టికి తీసుకువేళ్తానని నరేందర్ రెడ్డి హామీనిచ్చారు.పట్టభద్రులు,విద్యావేత్తలు హాజరయ్యారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రతిపక్ష పార్టీ కార్యాలయంపై దాడులు చేయడమా..?

### ● బిఆర్ఎస్ ను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోంది ● భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి పిరికిపందల చర్య
### ● శాంతియుతంగా నిరసన చేపట్టిన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల అరెస్టు అమానుషం
### : హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : ఇందిరమ్మ రాజ్యం తెచ్చామంటూ నీతులు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీల కార్యాలయాల పైన దాడులకు తెగబడటం హేయమైన చర్య అని, యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పైన కాంగ్రెస్ గుండాలు దాడిని పిరికి పందల చర్యగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండా రాజ్యం చలాయిస్తున్నారని దుయ్యబట్టారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, యూత్ కాంగ్రెస్ నాయకులను పంపి దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్యఅని అన్నారు. ఎన్నుకున్న ప్రజలతోపాటు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాల పైన దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారిందని, దాడులు, గుండాగిరి తమ మార్కు పాలన అని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకుంటుందన్నారు. మా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. వెంటనే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలతో పాటు, వారి వెనుక ఉన్న నలగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పాలన చేతకాక మీ అసమర్థతను ప్రశ్నిస్తే దాడులకు తెగబడతారా అని ప్రశ్నించారు. ఎన్ని దాడులు చేసినా కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిక్కచ్చిగా ప్రశ్నిస్తామని, ప్రజల్ని చైతన్యవంతులను చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనను అంతమొందించి గద్దె దించే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని హెచ్చరించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిల అరెస్టులను తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులతో ప్రతిపక్ష పార్టీల గొంతును నోక్కలేరని విమర్శించారు.

# సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ఎంతో అవసరం :మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

గజ్వేల్ మేజర్ న్యూస్ : సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో ఈనెల 13వ తేదీన కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తుండగా, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ముఖ్యంగా పండగ పర్వదినాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తుండగా, సమాజాన్ని జాగృతం చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి వివిధ రకాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా సంక్రాంతి పండగ సందర్భంగా యువత, చిన్నారుల్లో ఉత్సాహం నింపే క్రమంలో కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, పట్టణ



ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, జంగం రమేష్ గౌడ్, వూడెం శ్రీనివాస్ రెడ్డి, ఎండి. అజ్గర్, దప్పు గణేష్, కొడకండ్ల బాలు, అరుణ్, పాల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రంగవల్లుల పోటీలు





బెజ్జంకి,సూర్యన్యూస్: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల పరిధిలోని దాచారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ,బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు అధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించగా.సుమారు 75 మంది మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు.ముగ్గుల పోటీల్లో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన జంగపల్లి రాజశ్రీ,బొడిగే అక్షిత,మాశం పూజలకు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహిపాల్ రెడ్డి బహుమతులు అందజేశారు.బీజేపీ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ,మహిళ నాయకురాలు సుజాత రెడ్డి,గాజుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : . పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రతి ఒక్కరు వైద్యం చేయించుకోవాలన్నారు.. ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని వివరించారు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి.. నారా గౌడ్.. అలుగుల సత్యనారాయణ.. ఆర్ ఎన్ సంతోష్ కుమార్. ..దాచ సంగమేశ్వర్.. అంజిరెడ్డి. విట్టల్.. ఆకుల శ్రీనివాస్ అనంతరావు.. ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




కొల్చారం మండలం గ్రామ ప్రజలకు భోగి మకర సంక్రాంతి కనుమ పండగ శుభాకాంక్షలు ఎల్లవేళలా పాడిపంట అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యంతో ఉండాలని ప్రతి ఒక్కరు సంక్రాంతి పండగ ను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ భోగి మకర సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు కుల్చారం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేళ్లు గారి శ్రీనివాస్ రెడ్డి. కొల్చారం మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గంగసాని మహేశ్వర్ రెడ్డి. కొల్చారం మండల సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్.

## క్రీడలను ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు కొమ్మూరి

మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: దూల్మిట్ట మండల కేంద్రంలో దూల్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ (డిఎస్సీ) ఆధ్వర్యంలో ఆదివారం కబడ్డీ వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఆటలో గెలుపోటములు సహజమని ఓటమి చెందిన క్రీడాకారులు ఎవరు నిరాశ చెందకుండా క్రీడ ప్రతిభను మరింత మెరుగుపరచుకునేందుకు కృషి చేయాలన్నారు. జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తాజా మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట గౌడ్, మాజీ సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోల సాయిలు, మేక మల్లేశం, కొమ్ము రవి, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ నారోజు శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్



పోతరాజు లింగం, ఏఎంసీ మాజీ డైరెక్టర్ భావండ్లపల్లి కృష్ణ, కొమురవెల్లి మాజీ డైరెక్టర్ గడ్డం భద్రప్ప, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, కొంగ సాంబమూర్తి, నిర్వాహకులు గణేష్, అనిల్, గోపి, సతీష్, లింగం, రాజు, వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కడవేరుగు లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో హిందూ వేదాంత జ్ఞాన జ్యోతిని వెలిగించిన వేకువ కిరణం.హైందవ జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన భరతమాత ఆభరణం.అణువణువునా దేశభక్తిని నింపుకున్న ఆధ్యాత్మిక విస్ఫు కణం.స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) వేడుకలు కడవెరుగు గ్రామంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మడికొండ మడికొండ శ్రీనివాసరావు ,చల్లా బాలరెడ్డి, భయ్యారపు యాదగిరి గౌడ్, జాలిగామ రమేష్, ముస్తల రామరాజు గర్నపల్లి సందీప్ గర్నపల్లి నవీన్, నరుకుల కిరణ్ కుమార్, ఆరుట్ల లింగం గ్రామ పెద్దలు మరియు కార్యకర్తలు, చిన్నారి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తున్నారా జర భద్రం : పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి



పటాన్ చెరు మేజర్ న్యూస్.... సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తున్నారా జర భద్రమని పటాన్ చెరు సీఐ వినాయక రెడ్డి ప్రజలకు సూచించారు. సంక్రాంతి సెలవులకు ప్రజలు తమ తమ ఊళ్ళకు వెళ్లేటప్పుడు ఇచ్చే సూచనలు సలహాలు పాటించాలన్నారు ఊరు వెళ్తున్నామన్న విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దని, ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లో పెట్టుకోవాలని సూచించారు. డోర్స్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టం వాడాలని,ఇంటికి సి.సి కెమెరాలు వున్నవారు ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకుంటు ఉండాలన్నారు.తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలన్నారు. అపరిచిత వ్యక్తులు వస్తే వారి సమాచారం పోలీస్లకు తెలియజేయాలన్నా రు. శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ గుర్తించుకొని, రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుందని, కొత్తవారి పై నిఘా ఏర్పాటు చేసుకోవాలని, ఇరుగు పొరుగు వారిని ఇంటిని ఓ కంట కనిపెట్టి ఉండమని చెప్పాలని, పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిదని,ఎవరయినా అనుమానితులు ఉంటే( పటాన్ చెరు పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656756,డిఐ నెంబర్ 8712656725, ఎస్ హెచ్ ఓ నెంబర్ 8712656724 కి సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు.

## 19వ రాధాస్వామి సత్సంగ్ ఉచిత ధ్యాన శిక్షణ శిబిరం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో 19వ తేదీ ఆదివారం నాడు రాధాస్వామి సత్సంగ్ లో ఉచిత ధ్యాన శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా నా,ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి కి అదేవిధంగా ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ కి మరియు మాజీ ఎమ్మెల్యే లు భూపాల్ రెడ్డి విజయపాల్ రెడ్డి అందుబాటులో లేనందున ఫోన్ కాల్ చేసి ఆహ్వానించడం జరిగింది అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం నాయకులు సంతోష్ రెడ్డి అంజయ్య మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ద

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, నిక్కత్ అంజుమ్



గజ్వేల్ మేజర్ న్యూస్ : యువత అన్ని రంగాల్లో ముందుండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, నిక్కత్ అంజుమ్ అన్నారు. ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్ ఆధ్వర్యంలో జనవరి 12 స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జరుపుకు నే జాతీయ యువజన దినోత్సవం లో భాగంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతదేశ జనాభాలో 40 శాతం మంది యువతనే ఉందని, భారతదేశం యొక్క భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉందని తెలిపారు. యువత అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి వెంకటేష్ కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం భవాని, అధ్యాపక అధ్యాపకేతర బృందంతోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఈ దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడడంలో యువత ముందుండాలని దిశా, నిర్దేశం చేసిన మహా నాయకుడు స్వామి వివేకనందుడని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఐబీ వద్ద వివేకానందుని జయంతిని పురస్కరించుకొని పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. దేశ సమగ్ర అభివృద్ధి యువత మీదనే ఆధారపడి ఉందని, యువ నాయకత్వంతోనే దేశం సర్వోన్నత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. యువకులు దేశం పట్ల, జాతి పట్ల భక్తి భావనలతోని సమాజ రక్షకులుగా, సమాజాన్ని ముందుండి నటించాల్సిందిగా వివేకనందుని ఆదర్శంగా తీసుకొని పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు కొత్తగొల్ల మల్లేశం యాదవ్, చిత్తారి యాదగిరి, జిల్లా నాయకులు ప్రకాష్ రాథోడ్, మాజీ ఎంపీటీసీ నందకిషోర్, డాక్టర్ ప్రభుదాస్, బిక్షపతి గౌడ్, పురుషోత్తం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇర్కోడులో మైనింగ్ పేరుతో కోట్ల రూపాయల స్కామ్ -గుట్టలు,ప్రభుత్వ భూములు అన్యక్రాంతం

సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: ఇర్కోడ్ గ్రామంలో మైనింగ్, ప్రభుత్వ భూముల పేరుతో కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు గ్రామంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడారి మల్లారెడ్డి, రూరల్ మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంజిరెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇర్కోడు గ్రామంలోని గుట్టలు, ప్రభుత్వ భూములు అన్ని అన్యాక్రాంతమయ్యాయాని గ్రామ సర్పంచ్ గా సుడా చైర్మన్ గా వ్యవహరించిన రవీందర్ రెడ్డి ప్రభుత్వ భూములను గ్రామానికి సంబంధం లేని వ్యక్తులకు పంచిపెట్టారని అన్నారు. అదేవిధంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం లోను స్థానికులకు కాకుండా, వేరే వాళ్లకు ఇండ్లను కేటాయించారని, ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించారని ఆరోపించారు. గ్రామంలో ఎకరం స్థలంలో మైనింగ్ కోసం అనుమతి తీసుకొని 20 ఎకరాలకు పైగా మైనింగ్ చేస్తున్నారని ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. దేవాదాయ భూములను పెద్ద ఎత్తున కబ్జా చేశారని ఆ వివరాలను త్వరలోనే బయటపెడతామన్నారు. అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయల సంపాదించుకున్నారని అన్నారు. నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లను కోల్పోతున్న బాధితులకు రావాల్సిన డబ్బులను వారికి



అందజేయకుండా వచ్చిన చెక్కులను తమ వద్ద ఉంచుకొని సంవత్సరం నుండి ప్రజలను ముప్పు తిప్పలు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే బాధితులకు చెక్కులను అందజేసినట్లు వివరించారు. ప్రజల సొమ్ము దోచుకున్న వారిని ప్రభుత్వం తప్పకుండా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బుస్సాపూర్ మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి, నాయకులు కిష్టారెడ్డి, మల్లయ్య ,మహిపాల్ రెడ్డి, కిషన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తుల ధర్నా

**- పార్టీలకతీతంగా ప్లకార్డులతో బైఠాయింపు**
**- గంటపాటు నిలిచిపోయిన రాకపోకలు**



మద్దూరు/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని వంగపల్లి గ్రామ సమస్యలు పరిష్కరించాలని పార్టీలకతీతంగా గ్రామస్తులు ఏకమై ఆదివారం గ్రామంలోని బురుజు వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. దీంతో గ్రామంలో గంటపాటు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి సాగునీటి సౌకర్యం లేక కాలువలు నిర్మించకపోవడంతో రైతులు వ్యవసాయం చేసుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. వేసవి కాలం వస్తే బోరు బావులు అడుగంటిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అధికారులు భూ సర్వే నిర్వహించి గ్రామానికి కాలువల నిర్మాణాలు చేపట్టి రైతాంగానికి సాగునీరు అందించాలన్నారు. వంగపల్లి గ్రామం నుండి ఆయా గ్రామాలకు వెళ్లేందుకు బీటీ రోడ్లు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వంగపల్లి నుండి ఉప్పరోని గడ్డ, అమ్మాపురం, వంగపల్లి నుండి వల్లంపట్ల, గ్రామాల మధ్య బిటి రోడ్లు లేకపోవడంతో వర్షాకాలంలో గుంతల మయంగా ఏర్పడిన మట్టి రోడ్లపై ఆయా గ్రామాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అత్యవసరమైతే అవస్థలు తప్పడం లేదన్నారు.

వెంటనే బీటీ రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వంగపల్లి నుండి రేబర్తి గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు వర్షాకాలంలో వరద నీటి ప్రవాహానికి గ్రామం నుండి బయటకు వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని వెంటనే కల్వర్టుపై బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వంగపల్లి గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం స్పందించే సమస్యలను పరిష్కరించాలని లేనియెడల గ్రామస్తులమంతా ఏకమై దశలవారీగా ఉద్యమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చల్లా కమలాకర్ రెడ్డి, చల్లా జలపతి రెడ్డి, చల్లా లక్ష్మీనరసింహారెడ్డి, మాడిశెట్టి రామాంజనేయులు, దొంతి రాజిరెడ్డి, జోగుల సారయ్య, కూరెళ్ళ కిరణ్ కుమార్, ఎర్ర బచ్చల సుధాకర్, కూరెళ్ళ శ్రీనివాస్, దొంతి బుచ్చిరెడ్డి, ఎర్ర బచ్చల కనకయ్య, బొడికే అబ్బయ్య, రాళ్ల బండి కనకాచారి, జోగుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్లు ఆవిష్కరించిన కాటా శ్రీనివాస్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పులగుర్ల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్లు పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కాటా శ్రీనివాస్ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన విజయవంతంగా కొనసాగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ నాయకులు రాములు, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## యువత వివేకానంద బాటలో ముందుకు సాగాలి



మద్దూర్/మేజర్ న్యూస్: యువత వివేకానంద చూపిన బాటలో ముందుకు సాగాలని పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి అన్నారు. ఆదివారం మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద ఆశయాలను నెరవేర్చడానికి యువత ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ జీడీ కంటి సుదర్శన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం పోటీలు ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు

**- స్వామి వివేకనంద విగ్రహ ప్రతిష్టాపనకు ప్రజా ప్రతినిధులతో కలిసి భూమి పూజ చేసిన స్థల దాత మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి**

రేగోడు మేజర్ న్యూస్: స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రమైన రేగోడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి విగ్రహ ప్రతిష్టాపనకు స్థల దాత మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల బాధ్యులతో కలిసి విగ్రహ



ప్రతిష్టాపనకు భూమి పూజ చేశారు. జయంతిని పురస్కరించుకొని చదరంగం పోటీలను నిర్వాహకులు వడగామా మల్లికార్జున్, జర్నలిస్ట్ సుభాష్, రెవెన్యూ శాఖ ఉద్యోగి ఈశ్వర్ లు చదరంగం పోటీలను పాఠశాల వద్ద నిర్వహించారు. పోటీల్లో 40 మంది పాల్గొనడం జరిగిందని నిర్వాహకులు



తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, మండల బి.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీలు అనిత రామ గౌడ్, నర్సింలు, మాజీ సర్పంచ్ నర్సింలు,రామా గౌడ్,మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్,శంకరప్ప,వెంకటరమణ,స్థానిక ఎస్సై పోచయ్య, పిఆర్టియు మండల అధ్యక్షులు అంజిబాబు,కె.చంద్రశేఖర్ యువజన సంఘాల బాధ్యులు, వివిధ పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## యువరైతు అవార్డు అందుకున్న ఆది రామకృష్ణ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామానికి చెందిన యువజన నాయకుడు ఆది రామకృష్ణకు జాతీయ యువజన వారోత్సవాల సందర్భంగా నగరంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో యువరైతు కు అవార్డును అందజేశారు. సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై యువ రైతు కు రామకృష్ణకు అవార్డును అందజేశారు. వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులు, మార్కెటింగ్, లాభసాటి వ్యవసాయం చేస్తున్న యువ రైతులను గుర్తించి వారిని సన్మానించడం ఎంతో సంతోషనియమని ఆది రామకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవ సమితి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సాయిలు గురుస్వామి జన్మదిన వేడుకలు

నిజాంపేట్ మేజర్ న్యూస్: ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప బాచేపల్లి అయ్యప్ప సేవా సమితి సభ్యులు 42 రోజులు అయ్యప్ప దీక్ష చేసుకొని ఇరుముడి కట్టుకొని శబరిగిరి అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు ఈ సందర్భంగా నిజాంపేట మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన సాయిలు గురు స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్టినరోజు సందర్భంగా వేడుకలు గురువాయర్ శ్రీ కృష్ణ మందిరంలో బాచేపల్లి అయ్యప్ప సేవ సమితి సభ్యుల ఆధ్వర్యంలో జరపడం జరిగింది సాయిలు గురు స్వామి మాట్లాడుతు మన గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ ఎల్లవేళలో సుఖశాంతులతో ఉండాలని ఆ హరహర పుత్రుడు అయ్యప్ప దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అయ్యప్ప స్వామిని మనస్ఫూర్తిగా వేడుకోవడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో బాచేపల్లి అయ్యప్ప సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబాన్ని పరామర్శ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధిలోని మాత్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజలింగం,తండ్రి బాలయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకొని ఆదివారం దిశకర్మకు హాజరైనా ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొనాయిపల్లి మాజీ సర్పంచ్ మిట్టపల్లి బుషి,ఎర్రవల్లి సాయి,రమేష్,లింగం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వివేకానంద స్కూల్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు పురస్కరించుకొని రాయికోడ్ మండలంలోని జంమ్గి చౌరస్తా లో ఉన్న శ్రీ స్వామి వివేకానంద హై స్కూల్ లో స్వామి వివేకానంద జయంతినీ నిర్వహించి, కరస్పాండెంట్ విఠల్,వివేకానంద స్కూల్ ప్రిన్సిపాల్ లీలా, సీఐ హన్మంతు, వివేకానంద విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించి, జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ భారతీయ యువతకు దేశ ప్రతిష్టతను విశ్వవ్యాపితం చేసిన చైతన్య మూర్తి వివేకానంద గొప్పతనాన్ని గురించి చాటి చెప్పారు. అనంతరం కరస్పాండెంట్ విఠల్ మాట్లాడుతూ స్వామి వివేకానంద వేదాంతం, యోగను పశ్చాత్యా దేశాలకు పరిచయం చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. అంతేకాకుండా మానవత్వం యెక్క ఉమ్మడి ప్రయోజనాలకోసం ఆరాధానాల కోసం ప్రజలు ఏకం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారన్నారు. ఇతరుల మత విశ్వాసాలకు అంగీకారం,సహనం, గౌరవాన్ని పెపోదించు కోవాలన్నారు. ఈయొక్క కార్యక్రమములో మండలములోని వివిధ గ్రామాల తాజా, మాజీ సర్పంచులు లక్ష్మణ్, నవీన్,యువనాకులు ప్రవీణ్,దత్తు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భోగి, సంక్రాంతి, కనుమ





సంక్రాంతి అభ్యుధయ కాముకులను కూడా సంప్రదాయం వైపు మళ్ళిస్తుంది. పండుగలు, పర్వాలు వచ్చినప్పుడల్లా అభ్యుదయ కవులు సైతం సంప్రదాయం వైపు మొగ్గుచూపుతారు. అసలు అదే ఈ పండుగల లక్ష్యంగా కనబడుతుంది. భోగి, సంక్రాంతి, కనుమ సంక్రాంతికి ముందే నెల పెట్టడం అని ముగ్గులు పెట్టడం, గొబ్బెమ్మలతో అలంకరించడం నెలరోజులపాటు సాగుతుంది. చివరి రోజున రథం ముగ్గును వేస్తారు. జానపదుల కళలు ఈ సంక్రాంతి పండుగ ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా బహిర్గతమవడమే కాకుండా ప్రదర్శింపబడతాయి. వీటిలో చెప్పుకోతగ్గది "గంగిరెద్దుల" ఆట. కొన్ని గ్రామాలలో ఐతే 'కోడి పందాల ఆట' కూడా ఆడుతారు. ఇంకా సంక్రాంతి ప్రత్యేకత శాస్త్రపరంగా చాలా ఉంది. నక్షత్రాల ఇరువది ఏడు. మళ్ళీ ఒక్కొక్క నక్షత్రానికి నాలుగు పాదాలు. మొత్తం 108 పాదాలుగా విభజింపబడినాయి. తిరిగి 108 పాదాల్నీ 12 రాశులుగా విభాగించారు. సూర్యుడు నెలకొకరాశిలో ప్రవేశిస్తాడు. సూర్యుడు ఏ రాశిలో ప్రవేశిస్తే ఆ రాశి ఆ సంక్రాంతిగా వ్యవహరింపబడుతుంది. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించినప్పుడు ఆ రాశిని 'మకర సంక్రాంతి' అని అంటారు.

హిందువులు అంతా పెద్దల నుండి పిన్నల వరకు అత్యంత ప్రీతిపాత్రంగా ఆచరించే పండుగలలో "సంక్రాంతి" ప్రముఖస్థానం సంపాదించుకుంది. ఇది పుష్యమాసంలో సూర్యుడు "మకరరాశిలో" ప్రవేశించిన పుణ్యదినం. ముగ్గులు ఈ సంక్రాంతిలో "సం" అంటే మిక్కిలి "క్రాంతి" అంటే అభ్యుదయం. మంచి అభ్యుదయాన్ని ఇచ్చు క్రాంతి కనుక దీనిని "సంక్రాంతి" గా పెద్దలు వివరణ చెబుతూ "మకరం" అంటే! మొసలి. ఇది పట్టుకుంటే వదలదు అని మనకు తెలుసు. కాని మానవుని యొక్క ఆధ్యాత్మిక మార్గానికి అడుగడుగునా అడ్డుతగులుతూ, మొక్షమార్గానికి అనర్హుని చేయుటలో ఇది అందవేసినచేయి! అందువల్ల ఈ "మకర సంక్రమణం" పుణ్యదినాలలో దీని బారినుండి తప్పించుకునేందుకు ఒకటేమార్గం అది ఎవరికి వారు యధాశక్తి 'లేదు' అనకుండా దానధర్మాలు చేయుటయే మంచిదని, శాస్త్రకోవిదులు చెబుతూ ఉంటారు. అలా! కేవలం అప్పుడే కాకుండా! నిత్య జీవనంలో కూడా దాని బారిని పడకుండా చూచుకుంటూ ఉండాలికదా! మరి. ఇక ఈ పండుగల లోని విశిష్టత ఏమిటో తెలుసుకుందాం.

తెలుగువారికి అత్యంత ప్రియమైన పండుగలు, వరుసగా మూడు రోజులు వచ్చే పండుగలు ఇవే! ముఖ్యంగా 'సంక్రాంతి' అని పిలుచుకుంటాం. దీనిని పెద్ద పండుగ అని కూడా అంటారు. పుష్యమాసంలో వచ్చే ఈ పండుగకు ఇంటికి ధనధాన్య రాశులు చేరతాయి. పౌష్యలక్ష్మితో కళకళలాడే గృహ ప్రాంగణాలతో, ఇల్లిల్లూ ఒకకొత్త శోభతో వెలుగుతూ ఉంటుంది. ఇంకా ఈ పండుగ వస్తుందంటే పిండి వంటలతో ముఖ్యంగా అరిసెలు, చక్రాలలతో అందరి ఇళ్ళు ఘుమ ఘుమ లాడుతూ ఉంటాయి.

**మొదటి రోజు 'భోగి'.** మూల మూలల చెత్తా, పనికిరాని కర్ర దుంగలూ ఓచోట చేర్చి, భోగి మంటలు వేసి, ఎముకలు కొరికే చలిని తరిమి కొడతారు. ఇళ్ళలో బొమ్మల కొలువులు, చిన్న పిల్లలకి భోగి పళ్ళు దిష్టి తీయడం వంటి ఆచారాలు సంబరాన్ని తెస్తాయి. పంట చేతికొచ్చిన ఆనందలో ఇళ్ళకు అల్లుళ్ళని, కూతుళ్ళని ఆహ్వానిస్తారు.

**రెండో రోజు 'సంక్రాంతి'.** సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే శుభదినం. ఈ పండుగకు కొత్తశోభ తీసుకురావడానికి, వారం, పది రోజుల ముందే ఇళ్ళకు సున్నాలు, రంగులు వేయడం ఆనవాయితీ. చనిపోయిన పెద్దలను తలచుకుని మొక్కుతారు. పిండివంటలు చేస్తారు. నలుగురికీ పంచిపెట్టి, తాము తిని సంబరంగా గడుపుతారు.

**మూడో రోజు 'కనుమ'.** దీన్నే పశువుల పండుగ అని అంటారు. తమ చేతికొచ్చిన పంటను తామేకాక, పశువులూ, పక్షులూ పాలుపంచుకోవాలని పిట్టల కోసం ధాన్యపు కంకులు ఇంటి గుమ్మాలకు కడతారు. పల్లెల్లో పశువులే గొప్పసంపద. అవి ఆనందంగా ఉంటే రైతుకి ఉత్సాహం. పంటల్లో వీటి పాత్ర ఎంతో ఉంది. వాటిని ప్రేమగా చూసుకొనే రోజుగా కనుమను భావిస్తారు. గొబ్బెమ్మల పూజ, గంగిరెద్దుల హడావుడి, హరిదాసుల రాకడ, కోడిపందాలు, ఎడ్లపందాలు, బంతిపూల తోరణాలు, కొత్త జంటల విహారాలు, ఎంతో ఆహ్లాదకరంగా కనిపిస్తాయి.



ఇంతటి విశిష్టమైన పండుగ వింతశోభలు తిలకించాలి అంటే గ్రామసీమలే పట్టుగొమ్మలు. ప్రతి ఇల్లు నూతనంగా ముత్యాల ముగ్గులతో పచ్చని తోరణాలతో, కళకళలాడుతూ! "సంక్రాంతి" లక్ష్మిని ఆహ్వానిస్తూ ఉంటాయి. ఇక ధనుర్మాసము ప్రారంభమైన నాటినుండి వివిధ ఆలయాలలోని అర్చకస్వాములు "సంక్రాంతి" నెలపట్టి సూర్యోదయానికి పూర్వమే మంగళవాయిద్యాలతో నదీజలాలను "తీర్థంబిందులలో" తోడ్కొని వచ్చి విశేషార్చనలు నిర్వహిస్తారు. ఇంటిముందు కన్నెపిల్లలు కళ్ళాపులు చల్లుతూ! ప్రతిరొజు వివిధ రకాల ముగ్గులతో! సప్తవర్ణాల రంగవల్లికలను తీర్చిదిద్ది "ఇంద్రధనుస్సులను" ముంగిట చూస్తున్నట్లు భ్రమింపచేస్తారు. ఇంత చక్కని ఆనందాన్నీ మనకు అందించే "సంక్రాంతి" పండుగలు మనం జరుపుకుని మహారాణిలావచ్చే ఆ సంక్రాంతి లక్ష్మిని మన ముంగిటలోనికి ఆహ్వానం పలుకుదాం. ఈ పండుగకు ప్రత్యేకంగా చేసుకుంటారు.

## మకర సంక్రాంతి సందర్భంగా అయ్యప్ప స్వామి స్వర్ణాభరణాలు అంబారి ఊరేగింపు కార్యక్రమం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : మకర సంక్రాంతి సందర్భంగా అయ్యప్ప స్వామి స్వర్ణాభరణాలు ఏనుగు అంబారి పై ఊరేగింపు మహెూత్సవం కార్యక్రమం ఈ నెల 14వ తేదీన నిర్వహిస్తున్నట్లు శ్రీ మణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సాహితీ రాము గురుస్వామి తెలిపారు. ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని శ్రీ నవరత్నాలయ దేవస్థానంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 14వ తేదీ ఉదయం 11 గంటలకు కరెంట్ కార్యాలయం పక్కన ఉన్న సంజీవని హనుమాన్ మందిరం నుంచి ఏనుగు అంబారి పై స్వామి వారి ఆభరణాల ఊరేగింపు ప్రారంభమవుతుందని తెలిపారు. ఊరేగింపు లో వివిధ కళాకారుల వేషధారణతో అయ్యప్ప స్వాముల ఆటపాటలతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ నవ రత్నాలయం లో అయ్యప్ప స్వామి దేవాలయానికి ఆభరణాలు చేరుకుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాత్రి 7 గంటలకు అయ్యప్ప స్వామి ఆభరణాల అలంకరణ దర్శనం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు జయప్రకాష్, మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి విశ్వనాథరావు, సభ్యులు పరమేశ్వర్ గౌడ్, ధనరాజ్, వెంకట్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**దివంగత ఇందిరా గాంధీ కుటుంబ త్యాగాలు వెలకట్టలేనివి**

**: డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**



గజ్వేల్ మేజర్ న్యూస్ : దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత ప్రధాన మంత్రి పదవి అందివచ్చినప్పటికీ తృణప్రాయంగా వదిలిన సోనియాగాంధీ ఆదర్శ నీయులని కొనియాడారు. ప్రాణప్రదంగా చూసుకున్న ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలను పోగొట్టుకున్నప్పటికీ దేశం కోసం ఆమె అందించిన సేవలు ఎప్పుడు గుర్తుండిపోతాయని, యూపీఏ చైర్ పర్సన్ కష్టకాలంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంలో ఆమె అందించిన సలహాలను గుర్తు చేశారు. భవిష్యత్తులో దేశానికి కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అవసరం ఎంతో ఉందని, ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా గాంధీని ఇక్కడి ప్రజలు ఎన్నడూ గుర్తుంచుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వహీద్, ఎండి.అజ్గర్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, నంగునూరి సత్యనారాయణ, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, రాజు గౌడ్, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## యుగపురుషుడు యువతకు సదా ఆదర్శప్రాయుడు స్వామీ వివేకానందుడు



కౌడిపల్లి మేజర్ న్యూస్: యుగపురుషుడు యువతకు సదా ఆదర్శప్రాయుడు స్వామీ వివేకానంద అని మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్ అన్నారు. ఆదివారం నాడు మండలం వెల్మకన్న గ్రామంలో స్వామీ వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకుని మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ యుగపురుషుడు యువతకు సదా ఆదర్శప్రాయుడు, సనాతనధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎలుగెత్తి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, మాజీ వైస్ ఎంపిపి బొడ్ల నవీన్ గుప్త, గ్రామ పెద్దలు శేఖర్ అప్ప, మాజీ %వీుజ% సర్దన కిషన్, కారోబార్ కైల నాగభూషణం, వరుణ్, సాయి వివేక్, శ్రావణ్, భరత్, వర్షిత్, గణేష్, మోక్షిత్, ప్రకాష్, బన్నీ, లాస్య, హేమంత్, నందన, సుమ, దీక్షిత, సహీస్త, అంబిక, అవ్వి, జాహ్నవి, సాన్విక్, సన్నీ, అక్షిత, కావ్య, అలీష, మధ్య, సిమ్రాన్, ఆరాధ్య, వన్విత సాయి, మరియు శ్రీ స్వామీ వివేకానంద యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: రాఘవాపూర్ గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళలు, యువతుల నుండి పెద్ద ఎత్తున అనూహ్య స్పందన లభించింది. మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో గణగోని రేణుకఅశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, యువతులు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో మొదటి బహుమతి రూ. 5వేల ఖరీదు బహుమతలును, రెండవ బహుమతి రూ. 4వేలు, మూడవ బహుమతి రూ. 3వేల ఖరీదు చొప్పున బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.